క్లుప్తంగా

రైతులు అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న వందన

కాసిపేట: మండలంలోని ధర్మరావుపేట రైతు వేదికలో శుక్రవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. యాసంగి వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, రైతులు అప్రమత్తంగా ఉంటూ నివారించుకోవాల్సిందిగా మండల వ్యవసాయాధికారిణి వందన సూచించారు. కాండం తొలుచు పురుగు నివారణకు రైతులు కార్తోప్యూరాన్ 3జీ, 4హెచ్ ఎన్‌జీ గులికలను పంట నాటిన 15–20 రోజుల దశలో పొలంలో చల్లుకోవాలన్నారు. అనంతరం క్లోరాంత్రనిలిపోల్ 60మిల్లీ లీటర్లు ఎకరాకు పిచికారీ చేసుకోవాల్సిందిగా వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్, ఏఈవో అంజలి, రైతులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో పోస్టల్ ఖాతాలు

పాతమంచిర్యాల: తపాలాశాఖ ప్రజలకు చేరువయ్యేందుకు తపాలాశాఖలోని వివిధ స్కీంలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా పలు సంస్కరణలు చేపట్టిందని అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ ఆర్ రామారావు తెలిపారు. పోస్టాఫీసులలో ఖాతాలు తెరువాలనుకునే వారు పోస్టాఫీసుకు వెళ్లకుండా ఇంటి నుంచే ఖాతాను తెరుచుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. సెల్‌ఫోన్‌లో 'పోస్టల్ ఇన్ఫో' అనే మొబైల్ అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకుని వివరాలు నమోదు చేసుకోవాలని సర్వీస్ రిక్వెస్టు వచ్చిన తర్వాత సంబంధిత పోస్టల్ సిబ్బంది ఇంటికి వచ్చి ఖాతా తెరవడానికి అవసరమైన ఫారం నింపి పోస్టాఫీస్‌లలో అందజేస్తారన్నారు. ఈ సర్వీస్‌లకు ఎలాంటి సర్వీస్ చార్జీలు వసూలు చేయరన్నారు. కాగా ఇందు కోసం జిల్లాలో కొత్తఖాతాల మేళాను ఈ నెల 20 నుంచి 27వరకు నిర్వహిస్తున్నామన్నారు. కొత్తఖాతాల మేళాలో 5రోజుల వ్యవధిలో 3100కొత్త ఖాతాలు తెరిచామన్నారు. పోస్టాఫీస్‌లలో వివిధ రకాల పథకాల కోసం ప్రజలు ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలన్నారు.

కమిటీ ఎన్నిక

పాతమంచిర్యాల: భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం మంచిర్యాల పట్టణ కమిటీ ఎన్నికలు జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి నిర్వహించారు. అధ్యక్షుడిగా పడాల రామన్నతో పాటు 12మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణరంగాల కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల సధానందం, ఉపాధ్యక్షుడు పెద్దపల్లి సూరయ్య, కార్మికసంఘాల నాయకులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులు పంపిణీ



చెన్నూర్‌రూరల్: మండలంలోని శివలింగాపూర్‌లో శుక్రవారం గొర్రెలు, మేకలకు జిల్లా పశువైద్యాధికారి రమేష్ నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కత్తెరసాల పశువైద్యాధికారి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

పైపుల లారీలు.. రోడ్లు ధ్వంసం





నెన్నెల: మండలంలోని మైలారం ప్రాణహిత చేవెల్ల ప్రాజెక్టు పనులు నిలిచిపోవడంతో నీటి సరఫరా కోసం వేసిన భారీ పైపులను లారీలలో జగిత్యాల జిల్లా వెల్గటూరుకు తరలిస్తున్నారు. దీంతో కోట్ల రూపాయలు వెచ్చించి వేసిన బీటి రోడ్లు ఆ బరువులకు ఎక్కడికక్కడ ధ్వంసమవుతున్నాయి. మైలారం, గొల్లపల్లి, చిత్తాపూర్, ఆవుడం, భీమారం రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి పాడవుతున్నాయి. నిత్యం ఈ రహదారుల గుండా రాత్రి, పగలు తేడా లేకుండా భారీ పైపుల లారీలు వెళ్తుండటంతో ఈ ప్రాంత గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



మూగ జీవాలకు వేసవి తాపం

రోజురోజుకు ఎండ తీవ్రత పెరిగిపోవడంతో మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ సీతారాంపల్లి శివారులోని చెరువులో ఎండ తీవ్రతకు నీటిలో మునిగి ఉపశమనం పొందుతున్న గేదెలు.

-సాక్షి ఫొటోగ్రాఫర్, మంచిర్యాల

గ్రామాల్లో స్వచ్ఛ శుక్రవారం

చెన్నూర్‌రూరల్: మండలంలోని చింతలపల్లితో పాటు తదితర గ్రామాల్లో గ్రీన్ ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో చెత్త, చెదారం శుభ్రం చేయించారు. పారిశుధ్య పనులు చేపట్టారు. మొక్కలు నాటి నీరు పోశారు.

ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు



చెన్నూర్: విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి కన్నవారి కలలను నెరవేర్చాలని సీఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. సీఐ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. విద్యార్థినీ, విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. స్థానిక చాణక్య జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో విద్యార్థులు ఆడిపాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ నాగచందర్‌రావు, ఎంఈవో రాధాకృష్ణమూర్తి, సైన్స్ అధ్యాపకులు శ్రీకాంత్‌శర్మ, కాసిపేట, మందమర్రి కళాశాలల ప్రిన్సిపాల్స్, చాణక్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



విజేతలకు ట్రోఫీ అందిస్తున్న భరద్వాజనాయుడు

మందమర్రిరూరల్: క్రీడల్లో గెలుపోటములు సహజమని గ్రీన్‌వుడ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ భరద్వాజనాయుడు పేర్కొన్నారు. గద్దరాగడిలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ కార్నియల్ ముగింపు వేడుకకు హాజరై విజేతలకు ఛాంపియన్ ట్రోఫీ, బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాలల ఏజీఎం పవన్, ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్, ఆయూబ్, సిబ్బంది ఉన్నారు.

'ప్రేమ్‌సాగర్‌రావును విమర్శిస్తే సహించేది లేదు'



చెన్నూర్: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చెన్నూర్: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గడిచిన తొమ్మిదేళ్ల నుంచి మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు ఎనలేని కృషి చేస్తున్నారని, పార్టీ అభివృద్ధి కోసం పాటుపడే ప్రేమ్‌సాగర్‌రావును విమర్శిస్తే సహించేదిలేదని చెన్నూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుర్మ రాజమల్లగౌడ్ అన్నారు. స్థానికంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇన్నాళ్లు కన్పించని కొందరు నాయకులు ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో, పార్టీ పేరు చెప్పుకొని పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. అడ్రస్ లేని వారంతా ఆరోపణలు చేస్తే కార్యకర్తలు క్షమించరని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అంకగౌడ్, ఖలీల్, నారాయణ, బాపగౌడ్, మహేశ్‌ప్రసాద్ తివారి పాల్గొన్నారు.

నీచ రాజకీయాలకు కులాన్ని వాడుతారా?



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు

మంచిర్యాలటౌన్: రాజకీయ పార్టీకి కులం రంగును ఆపాదించి చేసే నీచ రాజకీయాలను మానుకోవాలని, గోమాస శ్రీనివాస్ మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీని అమ్మకానికి పెట్టాడని, అందుకే అధిష్టానం దృష్టిలో లేకుండా కొంతమందిని కూడబెట్టుకుని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నారని నస్పూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సురిమిల్ల వేణు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐబీ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం నాయకులు మాట్లాడారు. బెల్లంపల్లి సంఘటనకు మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావుకు ఎలాంటి సంబంధం లేదని, స్థానిక కాంగ్రెస్ నేతలు ఎన్నో ఏళ్లుగా పార్టీని బతికిస్తే, ఎన్నికలకు ముందు కోవర్టులుగా మారి పార్టీని నాశనం చేసే పనిపెట్టుకున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎస్సీలకు రాజకీయంగా ఎదిగేలా ఎన్నో పదవులను ఇప్పించిన ఘనత మాజీ ఎమ్మెల్సీది అని, ఆయన్ను దళిత వ్యతిరేకి అనడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, దళితుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్సీపై చేస్తున్న ఆరోపణలను వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అంగిడి రాజేశ్, ఎస్సీ సెల్ నస్పూర్ పట్టణ అధ్యక్షుడు చిలుక మల్లేశ్, నస్పూర్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అట్కపురం సతీశ్, లింగయ్య, మారు మల్లయ్య, సంతోశ్ పాల్గొన్నారు.

'ఓటు రాజకీయాలు బాధాకరం'



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కాసిపేట: కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటను పార్టీలో పరిష్కరించుకోవాల్సి ఉండగా బీజేపీ ,బీఆర్ఎస్ సంబంధిత కుల సంఘాల నాయకులతో ప్రేంసాగర్‌రావును విమర్శించడం సిగ్గుచేటని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. సోమగూడంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్‌ను బలోపేతం చేసింది పీఎస్ఆర్ అని ప్రస్తుత కష్టకాలంలో సైతం పార్టీని నిలబెట్టేందుకు అహర్నిశలు కష్టపడుతుంటే ప్రస్తుతం బీఆర్ఎస్, బీజేపీలో కోవర్టులుగా మారిన కొందరు నాయకులు పీఎస్ఆర్‌ను విమర్శిస్తూ ఓటు రాజకీయాలు చేయడం బాధాకరమన్నారు. సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల కృష్ణ, పీసీసీ సభ్యులు చిముల శంకర్, రొడ్డ శారద, నాయకులు తిరుపతి, మహేష్, ప్రభాకర్, మల్లేష్, ఆదర్శ్‌వర్ధన్, స్వామి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి'



మాట్లాడుతున్న రాథోడ్ రమేశ్

జన్నారం: మండలం ఇందన్‌పల్లి, కలమడుగు, మురిమడుగు గ్రామాల్లో శుక్రవారం బీజేపీ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ హాజరై మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల నాటికి ప్రతి బూత్‌లో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అప్పుల భారాన్ని మోపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటూ నరేంద్రమోడీ పేరు రాకుండా చూస్తున్నారని ఆరోపించారు. ప్రతి బీజేపీ కార్యకర్త సైనికుడిలా పని చేస్తూ, బీజేపీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి సట్ల అశోక్, జిల్లా అధ్యక్షుడు బద్రినాయక్, అసెంబ్లీ ఇన్‌చార్జి హరినాయక్, మండల అధ్యక్షుడు గోలి చందు, ప్రధాన కార్యదర్శి సురేశ్, ఉపాధ్యక్షుడు ప్రేంసాగర్, జిల్లా, మండల నాయకులు బొంతల మల్లేశ్, పవన్, మహేశ్, అనిల్ యాదవ్, నల్ల కృష్ణ, మల్లేశ్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న బాల్క సుమన్

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేటలో రూ.4.90కోట్ల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వ విప్ బాల్క సుమన్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మంత్రి బాపు, జెడ్పీటీసీ మోతె తిరుపతి, వైస్ ఎంపీపీ బాపురెడ్డి, సర్పంచ్ బుర్ర రాకేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ప్రభుత్వ విప్ బాల్కసుమన్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న విప్ సుమన్

రామకృష్ణాపూర్: బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఆర్‌కేసీఓఏ క్లబ్‌లో ఈ నెల 26న నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్కసుమన్ కోరారు. శిబిరానికి సంబంధించిన పోస్టర్లను శుక్రవారం బాల్కసుమన్ క్యాతనపల్లిలోని తన నివాసంలో ఆవిష్కరించారు. కార్డియాలజీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, నెఫ్రాలజీ, జనరల్ మెడిసిన్, గైనకాలజీ తదితర విభాగాలకు చెందిన వైద్యనిపుణులు శిబిరంలో అందుబాటులో ఉంటారని ఆయా సమస్యలతో బాధపడేవారు వైద్య శిబిరానికి వచ్చి ఉచితంగా నిర్వహించే వైద్య పరీక్షలను వినియోగించుకోవాలని కోరారు. జెడ్పీ చైర్‌పర్సన్ జంగం కళ, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులను ఆదుకోవాలని జీఎంకు వినతి



వినతిపత్రం ఇస్తున్న నిర్వాసితులు

శ్రీరాంపూర్: స్థానిక బస్టాండ్‌లోని చిరు వర్తకులు తమను ఆదుకోవాలని కోరుతూ జీఎం సంజీవరెడ్డిని కోరారు. చిరు వర్తకులు ఎల్ రవి, డీ మొగిలి, ఎండీ గౌస్, ఎస్కే తాజ్, టీ లింగయ్య తదితరులు శుక్రవారం జీఎం కార్యాలయంలో జీఎం సంజీవరెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. బస్టాండ్ రోడ్డుకు ఆనుకొని షెడ్లు వేసుకొని 30ఏళ్లుగా పండ్లు, కూరగాయలు, టీ స్టాల్ పెట్టుకొని వాటిని అమ్ముకొని బతుకున్నామని, ఇప్పుడు రోడ్డు విస్తరణ వల్ల ఇవి తొలగించాల్సి వస్తుందన్నారు. దీంతో షెడ్లను ఆర్‌అండ్‌బీ అధికారులు కూల్చివేశారని, దీంతో నిలువ నీడ లేకుండా పోయిందన్నారు. కావున తమ వెనుకాల సింగరేణి స్థలం ఉందని, దీనిలో తాత్కాలికంగా షెడ్లు నిర్మించుకొంటే ఎస్టేట్స్ సిబ్బంది వచ్చి అడ్డుకుంటున్నారని వాపోయారు. ఈ స్థలాల్లో షెడ్లు వేసుకొవడానికి అనుమతివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎండీ మునీర్ ఫయాజ్, నగేశ్‌లు పాల్గొన్నారు.

వర్క్‌షాప్‌లో ఘనంగా చండీయాగం

శ్రీరాంపూర్: ఏరియా వర్క్‌షాప్‌లో శుక్రవారం దుర్గామాత ఆలయం 20వ వార్షికోత్సవం సందర్భంగా చండీయాగం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీఎం బీ సంజీవరెడ్డి, ఎస్‌ఓటూజీఎం త్యాగరాజు, ఏజీఎం(ఈ అండ్‌ఎం) జీ రమేశ్‌బాబు హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వర్క్‌షాప్ డీజీఎం చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

■ బొగ్గుబాయి వార్తలు

సీహెచ్‌పీలో సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న సత్తయ్య

శ్రీరాంపూర్: నూతన సీహెచ్‌పీలో అనేక సమస్యలు ఉన్నాయని బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం రమేశ్ తెలిపారు. సీహెచ్‌పీలో శుక్రవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడారు. సీహెచ్‌పీలో దుమ్ము లేవకుండా డస్ట్ కంట్రోల్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. లారీ ముఖదాంకు పర్మినెంట్ గది నిర్మించి ఇవ్వాలని, ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు భీమయ్య, ఈశ్వర్, వినోద్‌కుమార్, జోగుల ప్రభాకర్, రాకేశ్, తిరుపతి, గోపి, సందీప్ పాల్గొన్నారు. అనంతరం నస్పూర్ కాలనీలోని ఆ యూనియన్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య సమక్షంలో ఆర్కే 5, ఆర్కే 6 గనులకు చెందిన మైనింగ్ సర్దార్లు మంద కమలాకర్, శ్రీకాంత్‌తో పాటు పీ రాజేందర్, ఎల్ నరేశ్, జీ శ్రీకాంత్, రాజేందర్ తదితరులు యూనియన్‌లో చేరారు. కార్యక్రమంలో ఆ యూనియన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు పెండ్లి మోహన్‌రెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు రాపల్లిలో రక్తదాన శిబిరం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని రాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఉదయం 9గంటల నుంచి రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రాజలింగు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ బదావత్ సంతోశ్ ఆదేశాల మేరకు రక్తదాన శిబిరం నిర్వహిస్తుండగా రక్తదాతలు, యువతతో పాటు ఆసక్తి గల వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని తహసీల్దార్ కోరారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

కాసిపేట: మండలంలోని లంబాడితండా(కె) జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. 'మనఊరు -మనబడి' పనుల తీరును పరిశీలించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం 'మనఊరు మనబడి' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేస్తుందని త్వరగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఆయన వెంట ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

కొనసాగుతున్న 'హాథ్ సే హాథ్ జోడో' అభియాన్



జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాసిపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు తిరగబడి బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. భారత్ జోడో యాత్రకు అనుసంధానంగా 'హాథ్ సే హాథ్ జోడో' యాత్రలో భాగంగా శుక్రవారం సోమగూడంలో జెండా ఆవిష్కరించి యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు గడపగడపకూ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, నిత్యావసర ధరల పెరుగుదల ఇతర అంశాలపై ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. ప్రజల నుంచి మంచి స్పందన ఉందని రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వేముల కృష్ణ, సిద్దం తిరుపతి, దూడం మహేష్, చిలుముల శంకర్, రొడ్డ శారద, బండి ప్రభాకర్, ముడిమడుగుల మహేందర్, తొంగల మల్లేష్, నాతరి స్వామి, ఆదర్శ్‌వర్ధన్, గోలేటీ స్వామి, పార్వతి మల్లేష్ తదితరులు ఉన్నారు.

'మాజీ ఎమ్మెల్సీ వ్యాఖ్యలు అర్థరహితం'



మాట్లాడుతున్న ముత్తె సత్తయ్య

మంచిర్యాలటౌన్: నీతి, నిజాయతీగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న తమపై మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు సహకరిస్తున్నారని, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని అనడం అర్థరహితమని కాంగ్రెస్ పార్టీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ ముత్తె సత్తయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు కేవీ ప్రతాప్ నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న గోమాస శ్రీనివాస్‌కు పార్టీ బలోపేతం కోసం ఎక్కడైనా పనిచేసేందుకు అవకాశం ఉందని, ఆయన స్థానికుడేనని, పార్టీకి నష్టం కలిగించే వారు, పార్టీ కోసం పనిచేస్తున్నట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సద్గురు సుదర్శన్, ఆవునూరి రాజ్‌కుమార్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగల దయానంద్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆఫీస్, ఉపాధ్యక్షుడు ఎండీ పాషా, మాజీ ఎంపీటీసీ కొట్టె లచ్చన్న, నాయకులు కొండ లింగయ్య, రాజన్న యాదవ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సాక్షి సినిమాలు



మంచిర్యాల	
శ్రీనివాస	: సార్
వెంకటేశ్వర	: మిస్టర్ కింగ్
జెమిని సినిమా స్క్రీన్ 1	: సార్/ వినరో భాగ్యము విష్ణుకథ
జెమిని సినిమా స్క్రీన్ 2	: మిస్టర్ కింగ్/ కోనసీమ థగ్స్/ క్యాంటమానియా
లక్సెట్టిపేట	
మహానంద	: కోనసీమ థగ్స్
జన్నారం	
రాఘవేంద్ర	: మిస్టర్ కింగ్
చెన్నూర్	
శ్రీశ్రీనివాస	: కోనసీమ థగ్స్
బెల్లంపల్లి	
రామకృష్ణ	: కోనసీమ థగ్స్
బాలాజీ	: సార్
సీసీసీ	
దేవి	: వినరో భాగ్యము విష్ణుకథ
తిరుమల	: సార్

- మంచిర్యాలటౌన్

నిధుల దుర్వినియోగం ఆపాలి

శ్రీరాంపూర్: సింగరేణిలో నిధుల దుర్వినియోగం ఆపాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్‌రావు డిమాండ్ చేశారు. ఆర్కే 6హట్స్ ఏరియాలో శుక్రవారం ఆయన 'ప్రజాగోసా బీజేపీ భరోసా' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడ జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి నిధులను ఈ ప్రాంతంలో ఖర్చు చేయకుండా ఇతర జిల్లాలకు తరలిపోతుంటే స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదన్నారు. నస్పూర్ మున్సిపాలిటీకి సింగరేణి నుంచి కోట్లాది రూపాయల నిధులు వస్తున్నా కూడా అభివృద్ధి లేదన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు ముల్కల్ల మల్లారెడ్డి, పీ. రంగారావు, సత్రం రమేశ్, పానుగంటి మధు, కొండ వెంకటేశ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

27న సత్యశోధన నాటకం

మంచిర్యాలఅర్బన్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 27న నిర్వహించే సత్యశోధన నాటక ప్రదర్శన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే జీవితాన్ని ప్రతిబింబించే టీవీ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సత్యశోధన సోమవారం ప్రదర్శించనున్నారు. కార్యక్రమంలో పూలే విగ్రహ సాధన కమిటీ బాధ్యులు రామాదాస్, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం వేణుగోపాల్, ఉపాధ్యాయులు యోగేశ్వర్, మహేష్, గోలి మనోహర్, హరిదాస్, సునీతాదేవి, నీలకమల్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మమత నూతన కమిటీ ఎన్నిక

మంచిర్యాలటౌన్: మంచిర్యాల మహిళా తరంగిణి(మమత) నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. మమత అధ్యక్షురాలిగా శ్రీదేవి గౌడ్, కార్యదర్శిగా పద్మ, కోశాధికారిగా జ్యోత్స్న చంద్రదత్, సలహాదారుగా చిదానంద కుమారి, సునిత, వాణిప్రియ, సత్యవతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

భీమిని: కన్నెపల్లి మండలంలోని మాడవెల్లిలో శుక్రవారం దహెగాం, కన్నెపల్లి జెడ్పీటీసీలు శ్రీరామరావు, సత్యనారాయణ సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.

సాగునీరందించాలని వినతి

దండేపల్లి: మండలంలోని కడెం డిస్ట్రిబ్యూటరీ–30 ద్వారా సాగునీరందించాలని ఆయకట్టు రైతులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డీటీ విజయకు శుక్రవారం వినతిపత్రం అందించారు. పలువురు రైతులు మాట్లాడుతూ డీ–30 కాలువకు సక్రమంగా నీరు రాక, ఆయకట్టు కింద సాగు చేసుకున్న పంటలు ఎండుతున్నాయని వాపోయారు.